కస్తూరి మురళీ కృష్ణ

# ఆ అరగంట చాలు

తెలుగులో భయానక కథల
తొలి సంపుటి

# ఆ అరగంట చాలు

(వందేళ్ల తెలుగు కథాసాహిత్య చరిత్రలో
భయానక కథల తొలి సంపుటి)

రచన

**కస్తూరి మురళీకృష్ణ**



**కస్తూరి ప్రచురణలు**

**Aa Araganta Chalu**
*(Collection of Horror Stories, Serialised in Navya Weekly)*
*by*
**Kasturi Muralikrishna**
www.kasturimuralikrishna.com
e-mail: kmkp2025@gmail.com

© Author

First Edition - 2012

Price: Rs. 100/-

*Published by:*
**K. Padma**
Kasturi Prachuranalu
Plot No. 32, Dammaiguda,
Raghuram Nagar Colony,
Nagaram Post Office, Hyderabad-83.
Cell: 98496 17392

*for digital copies:*
www.kinige.com

*Sole Distribution:*
**Navodaya Book House**
Opp. Arya Samaj Mandir,
Kachiguda 'X' Roads,
Hyderabad-27. Ph: 040-24652387

*Cover Design:*
**Mahesh Malekar**

*DTP & Printing::*
**Himalaya Graphics,**
Chikkadpally, Hyderabad-20.
Ph: 66100227

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆ అరగంట చాలు | 11 |
| 2. | ఫాంటమ్ లింబ్ | 18 |
| 3. | కలకానిదీ | 22 |
| 4. | ప్రేయసి కౌగిలిలో... | 29 |
| 5. | ఊర్మిళ | 37 |
| 6. | ప్రతీకారం | 44 |
| 7. | తెల్లపొగ | 52 |
| 8. | నమ్మలేని నిజం | 59 |
| 9. | చిత్రపటం | 66 |
| 10. | సాలీడు గూడులో... | 75 |
| 11. | నేను చచ్చిపోతానా... | 87 |
| 12. | చీకటిలో... | 94 |
| 13. | ఆమె | 103 |
| 14. | యమదూత పిలుపు | 112 |
| 15. | ఆవాహనం | 120 |

# కస్తూరి మురళీకృష్ణ ఇతర రచనలు

**కథలు**

- 4 × 5
- జీవితం–జాతకం
- కల్హణ కశ్మీర రాజతరంగిణి కథలు
- సైన్స్ ఫిక్షన్ కథలు
- రియల్ స్టోరీస్

**నవలలు**

- అసిధార
- అంతర్మథనం
- మర్మయోగం
- సౌశీల్య ద్రౌపది
- శ్రీకృష్ణదేవరాయలు

**కాల్పనికేతర రచనలు**

- భారతీయ వ్యక్తిత్వ వికాసం
- భారతీయ తత్వచింతన – ఒక లఘుపరిచయం
- పాప్ ప్రపంచానికి రారాజు మైకెల్ జాక్సన్
- తీవ్రవాదం
- అక్షరాంజలి
- మన ప్రధానమంత్రులు
- మన ముఖ్యమంత్రులు
- మనం మరవకూడని మహాయుద్ధం–1857

# మనవి

నేను రచించిన 15 భయానక కథల సంపుటి ఇది. రచయితగా నేను ఒక మూసలో పడకూడదని, ఎలాంటి ముద్రలలో ఒదగకూడదని ప్రయత్నిస్తున్నాను. ఆ ప్రయత్నంలో భాగంగా విభిన్నమైన కథలను సృజిస్తున్నాను. తెలుగులో హిస్టారికల్ ఫిక్షన్ (చరిత్రాత్మక కాల్పనిక రచనలు) కథలు 'కల్హణ, కశ్మీర రాజతరంగిణి కథలు' రచించాను. ఈ కథలలో నేపథ్యం చరిత్రాత్మకం. కానీ అవసరమైన చోట కల్పనలు జోడించి కథలను సృజించాను. ఈ కథలు పాఠకాదరణను పొందుతున్నాయి. జ్యోతిషశాస్త్రంపై ఉన్న అపోహలను వివరిస్తూ, జ్యోతిషాన్ని వ్యక్తిత్వవికాసానికి, పాజిటివ్ ఆలోచనలకు ఎలా వాడవచ్చో 13 కథల ద్వారా 'జీవితం–జాతకం'లో ప్రదర్శించాను. ఈ కథలు పాఠకాదరణను పొందటమే కాదు, నేను సృజించిన జ్యోతిష్కుడు 'శ్రీనాథ్' అడ్రసు కావాలని కథలు చదివిన పాఠకులు వేడుకోవటం, కథల సృజనలో నేను విజయం సాధించానన్న సంతృప్తిని కలిగించింది. తెలుగు పాఠకులకు వాస్తవ విజయగాథలను 'రియల్ స్టోరీ' రూపాన అందించాను. ఇప్పటికీ ఆ శీర్షిక 'వార్త' దినపత్రిక ఆదివారం అనుబంధంలో కొనసాగుతోంది.

'సైన్స్ ఫిక్షన్' కథలను, ఉన్నత ప్రామాణికాలతో, వైజ్ఞానిక శాస్త్ర పరిశోధనల ఆధారంగా సృజించాను. వీటిని 'హార్డ్‌కోర్' సైన్స్ ఫిక్షన్ కథలుగా విమర్శకులు పరిగణిస్తారు. ఈ కథలు చదివి తోటి సైన్స్ ఫిక్షన్ రచయిత డాక్టర్ చిత్తర్వు మధు ప్రశంసించటం ఒక చక్కని అనుభూతి. సైన్స్ ఫిక్షన్ కథలు నిజానికి దగ్గరగా ఉన్నాయని, ఆలోచనాత్మకంగా ఉండి, భవిష్యత్తుపై అవగాహన కలిగిస్తున్నాయని పాఠకులు ఉత్తరాలు రాయటం సృజనాత్మక రచయితగా ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది.

ఇలా, విభిన్నమైన కథలు రచించటంలో భాగంగా నేను 'ఫాంటమ్ లింబ్' అన్న కథను రచించాను. 'ఫాంటమ్ లింబ్' సిద్ధాంతాన్ని ఉపయోగిస్తూ, ఇరాక్ యుద్ధంలోని ఓ కాల్పనిక సంఘటన ఆధారంగా సృజించిన కథ ఇది. ఈ కథను అన్ని పత్రికలు తిరస్కరించాయి. చివరికి నేను కొన్నేళ్లుగా 'కాలమ్' నిర్వహిస్తున్న పత్రికలూ తిరస్కరించాయి. దాంతో, చివరగా, ఆ కథను 'నవ్య' వారపత్రికకు పంపేను. చివరగా, అని ఎందుకంటున్నానంటే, నేను కొన్ని కారణాల వల్ల 'నవ్య'పై అలిగాను. నేను రాసిన వ్యంగ్య కథ 'చురకత్తి గుర్తుకే మీ ఓటు' ప్రచురించిన తరువాత, మరో కథ విషయంలో ఓ సబ్ ఎడిటర్ వ్యవహరించిన తీరు, అతడిని అప్పటి ఎడిటర్ సమర్థించిన తీరు నచ్చక 'నవ్య'కు రచనలు పంపటం మానేశాను. ఆ వ్యంగ్య కథలు తరువాత 'విపుల'లో రెండేళ్లపాటు

'వ్యంగాస్త్రం' శీర్షికన కథలుగా వచ్చి పాఠకాదరణ పొందాయి. ఇందుకు శ్రీమతి కె.బి. లక్ష్మిగారికి ధన్యవాదాలు. అందుకనే చివరగా 'నవ్య'కు 'ఫాంటమ్ లింబ్' కథను పంపాను. విధి ఎంత విచిత్రంగా పనిచేస్తుందో చూడండి. కథ పంపిన వారంలోగా అప్పటి నవ్య సబ్ ఎడిటర్ జగన్నాథ శర్మ నుంచి ఫోను వచ్చింది. 'కథ అద్భుతంగా ఉంది. వచ్చేవారమే వేస్తున్నాం. ఇలాంటి విభిన్నమైన కథలు ఇంకా పంపండి' అని. నా ఆనందానికి, ఆశ్చర్యానికి అంతులేదు.

ఇక్కడే కొన్ని చేదునిజాలను నిర్మొహమాటంగా చెప్తాను. తెలుగు కథ ఇతర భాషల కథలలా, అన్నివైపులా సమానంగా ఎదిగిన మహావృక్షంలా ఎదగలేదు. ఒకే కొమ్మ ఒకే వైపు విపరీతంగా ఎదగగా, మిగతా కొమ్మలు ఎదగక కుఱచగా ఉండిపోయిన వికృత వృక్షంలా ఎదుగుతోంది తెలుగు కథ. ఇందుకు కారణాలు అనేకం. అవన్నీ ప్రస్తావించటానికి ఇది సరైన వేదిక కాదు. కానీ ప్రధానంగా ఆరంభం నుంచీ, విమర్శకులు తెలుగు సాహిత్యప్రపంచంలో 'ఉత్తమకథ' అన్నదాన్ని శిలాక్షరాలతో లిఖించి దాని చుట్టూ కంచుకోట కట్టి వదిలేశారు. దాంతో ఉత్తమ కథ, ఉత్తమసాహిత్యం వంటి పదాల పరిథి కుంచించుకుపోయింది. ఆ పరిధిలో ఒదగని సాహిత్యం పనికిరానిదయింది. అలాంటి రచనలను ప్రజలు ఎంతగా ఆదరించినా, సాహిత్యపెద్దలు మాత్రం ఆ రచనలను, రచయితలను విస్మరిస్తూ వచ్చారు. వారికి సాహిత్య ప్రపంచంలో స్థానాన్నివ్వలేదు. దాంతో రచయితలు, పెద్దలు ఆదరించే కథల రచనవైపే దృష్టి పెట్టారు. ఫలితంగా, వారికి పెద్దల మెప్పు, గుర్తింపులు లభించాయి. కానీ పాఠకులు తెలుగుకథకు దూరమయ్యారు. దీనికి తోడు, నిర్ణయాత్మకమైన స్థానాలలో ఉన్నవారు 'ఇది పాఠకులు మెచ్చరు' అని ముందే కళ్లకు గంతలు కట్టుకుని తీర్మానించటం వల్ల 'మూస' కథలతో తెలుగు కథావృక్షం ఒకే కొమ్మ విస్తృతంగా ఒకే దిశలో వికృతంగా ఎదిగినట్టు ఎదుగుతోంది.

ఇలాంటి పరిస్థితులలో, 'ఫాంటమ్ లింబ్' లాంటి రచన చేయటం ఓ సాహసమైతే, దాన్ని ప్రచురించటమే కాదు, రచనలోని మెళకువలను, సృజనాత్మకతను అర్థం చేసుకుని, ఆదరిస్తూ, 'ఇలాంటి రచనలింకా పంపండి' అని జగన్నాథశర్మ అనటం ఎంత 'అద్భుతమో' ఊహించండి. రచయితకు ఎంత ఉత్సాహాన్ని ఇచ్చి, సృజనాత్మక ఆవేశానికి ఊపునిస్తుందో ఆలోచించండి. ఫలితంగా ఈ సంకలనంలోని 'భయానక' కథలు రూపుదిద్దుకున్నాయి. వీటిని 'హారర్ స్టోరీ' శీర్షికన ప్రచురించారు జగన్నాథ శర్మ. అప్పటికి ఆయన 'నవ్య' సంపాదకులయ్యారు. కథ నిర్వచన పరిథిని విస్తృతం చేసి ఆలోచించిన జగన్నాథ శర్మ సహృదయానికి నమస్సుమాంజలులు.

'హారర్ స్టోరీ' వారం వారం ప్రచురితమవుతున్న సమయంలో లభించిన

పాఠక ఆదరణ నాకు ఒక్క విషయాన్ని స్పష్టం చేసింది. తెలుగు పాఠకులు విభిన్నమైన కథలను ఆదరిస్తారు. 'వారు ఇలాంటి కథలనే ఆదరిస్తార'ని ఎవరైనా తమ చుట్టూ గిరిగీసుకుంటే, వారు తమ వ్యక్తిగత సంకుచితత్వాన్ని తెలుగు పాఠకులకు ఆపాదిస్తున్నట్టు. ఇందువల్ల వారికే కాదు తెలుగు పాఠకులకు, తద్వారా తెలుగు సాహిత్యానికి ఎంతో నష్టం కలుగుతోంది. 'నాకు పాలకూర నచ్చుతుంది కాబట్టి అందరూ పాలకూరనే మెచ్చాలి, ఇతర కూరలన్నింటినీ బహిష్కరించాల'నేది ఎలాంటి మూర్ఖత్వమో, తెలుగు విమర్శకులు, సాహిత్య పెద్దలు, సాహిత్య మాఫియా ముఠాల చర్యలు అలాంటి మూర్ఖత్వంతో కథాసాహిత్యాన్ని అన్నివైపుల ఎదగనివ్వలేదు. ఈనాడు వందేళ్ల కథాసాహిత్యాన్ని తరచి చూస్తే ఇదే భయానక కథల తొలిసంపుటి అవటం ఈ నష్టాన్ని స్పష్టం చేస్తుంది.

తెలుగులో హారర్ కథలు రాయటం, ఎంత సాహసకరమైన విషయమో ఈ కథలు ప్రచురితమవుతున్న సమయంలో నా అనుభవానికి వచ్చింది. ఈ కథలు అన్నీ కాపీలని కొందరు కొట్టి పారేస్తే, (అంటే తెలుగులో కాపీలు తప్ప విభిన్నంగా కథలు సృజించలేరన్న నమ్మకం అన్నమాట) ఇలాంటి కథలు రాయాల్సిన అవసరం ఏమిటని కొందరు నిలదీశారు. సమాజంలో మూఢ నమ్మకాలను పెంచుతున్నానని కొందరు దూషిస్తే, 'చెత్తకథల' 'రచయితగా నేను దిగజారేన'ని కొందరు తీవ్రంగా విమర్శించారు. కానీ పాఠకుల నుంచి మాత్రం విశేషమైన స్పందన లభించింది. వారం వారం పాఠకుల నుంచి లభించిన స్పందన నాకు నూతనోత్సాహాన్నిచ్చింది. ప్రతి కథనూ ఒక ప్రత్యేక రకమైన హారర్ కథగా తీర్చిదిద్దే ఊపునిచ్చింది. నిజానికి, ప్రపంచ సాహిత్యంలో హారర్ రచనలకొక ప్రత్యేక స్థానం ఉంది. హారర్ కథలలో అనేక వర్గీకరణలున్నాయి. ఈ సంపుటిలోని ఒకో కథ ఒకో ప్రత్యేక కేటగిరీకి చెందినది. తొలి కథ 'ఆ అరగంట చాలు' సైన్స్ ఫిక్షన్ హారర్. అందుకే ఆ కథను సైన్స్ ఫిక్షన్ కథలతో చేర్చకుండా, భయానక కథలలో చేర్చాను.

ప్రతి కథలో ఒక చమత్కారం, ఒక జలదరింపు, ఒక ఆలోచన కలిగేటట్టు కథను సృజించాను. అందుకే కొన్ని కథలు చదువుతుంటే అవి భయానక కథల కన్నా 'సస్పెన్స్' కథలుగా అనిపిస్తాయి. కానీ కథ పూర్తయిన తరువాత ఒక్కసారి కళ్లు మూసుకుని కథను ఊహిస్తే, కథలోని సంఘటనలను తలచుకుంటే అప్పుడు జలదరింపు కలుగుతుంది. 'ఆమె' కథ ఇందుకు ఉదాహరణ. 'చీకటి'లో కథ 'ప్యూర్ హారర్' స్టోరీ. 'నమ్మలేని నిజం' కథ నిజంగా జరిగింది. నా కొలీగు అనుభవం అది. 'తెల్లపొగ' సైన్స్ ఫిక్షన్, సైన్స్ ఫాంటసీల సరిహద్దులో ఉండే కథ. ఓ మనిషి, అలా కొద్దికొద్దిగా పొగలో కరగిపోవటం ఊహించండి. కథలోని 'భయం' అనుభవానికి వస్తుంది. 'ఊర్మిళ' కథ సంఘటనాత్మకం. 'చిత్రపటం'

కథ పూర్తిగా దృశ్యాత్మకం. ఈ కథలో భయానక వాతావరణాన్ని సృజించాను. మెరుపులు, ఉరుముల నడుమ కథ జరుగుతూంటుంది. అక్షరాలు సృష్టించే దృశ్యాలను మనోఫలకంపై దర్శిస్తూ కథ చదవండి. 'నేను చచ్చిపోతానా?' కథలో వర్ణించిన వ్యాధి నిజంగానే ఉంది. అయితే, మనిషి మొత్తం పోగులుగా విడిపోవటం హారర్‌కోసం కల్పించిన ఊహ. 'యమదూత పిలుపు' మరోరకమైన హారర్ కథ. 'ఆవాహనం' కథకు బీజం 'నిజం'లో ఉంది. ఆ నిజంగా జరిగిన కథ చుట్టూ కథ అల్లాను. 'ప్రేయసి కౌగిలిలో' కథకు బీజం మనోజ్ దాస్ ఆత్మకథలో చెప్పిన ఓ సంఘటనలో ఉంది. 'కలకానిదీ', 'సాలీడుగూడులో' కథలు మ్యాజిక్ రియలిజం ద్వారా సృజించిన హారర్ కథలు. ఈ కథలలో అధికశాతం ప్రథమ పురుషలో 'నేను' అంటూ చెప్పినవే. ఎందుకంటే భయాన్ని సృజించటంలో 'నేను' అని చెప్పటం ద్వారా పాఠకుడి దృష్టిని నేను ప్రసరింపచేయదలచుకున్నంత వరకే పరిమితం చేసే వీలుంటుంది. తద్వారా అసలు 'నిజం' తెలిసినపుడు జలదరింపు కలుగుతుంది. దీనికి తోడుగా, పాత్ర అనుభవిస్తున్న భావాలు 'నేను' అని చెప్పటం వల్ల పాఠకుడికి మరింత చేరువ అవుతాయి. అందుకే అధికశాతం కథలు ప్రథమ పురుషలో రూపొందాయి. ఈ కథలన్నీ దృశ్యాత్మకం. కాబట్టి, పాఠకులు ఈ కథలు చదువుతూ కథ చెప్పిన విధానం, మూడ్‌ను సృజించిన విధానం, దృశ్యాలను కథకనుగుణంగా మలచిన విధానం, ముఖ్యంగా, పాఠకుడిని తప్పుదారి పట్టించి 'షాక్' కలిగించిన టెక్నిక్‌లను గమనించి ఆనందించమని ప్రార్థన. జీవితం సప్తవర్ణాల సమ్మిశ్రితం. అన్ని వర్ణాలనూ అనుభవించాలి. ఏ వర్ణం లోపించినా అది తీరని లోటే. కాబట్టి సప్తవర్ణాల సమ్మిశ్రితమైన ఇంద్రధనుస్సు లాంటి సాహిత్య ప్రపంచంలో 'హారర్ స్టోరీ' కూడా ఓ వర్ణం. అందుకే ఎలాంటి అపోహలు, రంగుటద్దాలు లేకుండా కథలను చదవండి. అనుభవించండి. ఆనందించండి. పదిమందితో పంచుకోండి.

ఈ కథలు ప్రచురితమవుతున్న సమయంలో వారం వారం తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా తెలుపుతూ, కథలలో నేను చేసిన చమత్కారాలను అనుభవిస్తూ, విమర్శించి, విశ్లేషించిన మిత్రుడు ఎం.బి.యస్ ప్రసాద్‌కు ధన్యవాదాలు.

కథలు వరుసగా ప్రచురితమవుతున్న సమయంలో నేను ప్రఖ్యాత రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తిగారి ఇంటికి వెళ్లి కలవటం తటస్థించింది. ఆ సమయంలో, వారి సతీమణి 'వారం వారం నవ్య రాగానే ముందు మీ కథ చదువుతాను..చాలా బాగున్నాయి కథలు' అన్నారు. ఇది నాకు లభించిన గొప్ప సన్మానంగా భావిస్తాను. ఎందుకంటే, ఒకప్పుడు మల్లాది గారి రచనలు అలా ఆత్రంగా ఎదురుచూసి చదివేవాడిని నేను. ఇప్పుడు, వారి అర్ధాంగి నా రచనలు

అలా చదువుతున్నానని వారిముందే చెప్పటం గర్వకారణం కాకపోతే మరేమిటి? ఈ విషయం, స్వోత్కర్ష కోసం చెప్పటం లేదు, 'హారర్ కథలు' పాఠకులను ఎంతగా ఆకర్షిస్తాయో ప్రదర్శించటం కోసమే ఈ సంఘటన చెప్తున్నాను. అలాంటి రచనలు విస్మరించి, తెలుగు పాఠకులను దూరం చేసుకుంటూ, సాహిత్యంలో ఒక ఒక లోటు మనమే సృష్టించుకుంటున్నాం.

ఆంగ్లసాహిత్యంలో హారర్ కథలు, సస్పెన్స్ కథలు, సైన్సు ఫిక్షన్ కథలు ప్రత్యేక ప్రక్రియలుగా ఎదిగాయి. ఆయా రచనలకు, రచయితలకు విశిష్టస్థానం ఉంది. వారి సాహిత్యప్రపంచంలో అగాథా క్రిష్టీ, ఎడ్గార్ అలెన్‌పో, స్టీఫెన్ కింగ్, బామ్‌స్టోకర్, మేరీ షెల్లీ, ఢాఫ్నెడ్యు మారియర్ వంటి అనేక రచయితలు రాసిన ఏ రచన కూడా మన తెలుగు విమర్శకుల 'ఉత్తమ సాహిత్యం' పరిధిలోకి రావు. అక్కడ విమర్శకులు ఒక రచనను రచనలాగా చూసి విమర్శించి విశ్లేషిస్తారు తప్ప సిద్ధాంతాల తొడుగులు ధరించి రంగుటద్దాలలోంచి చూసి 'ఇదే ఉత్తమకథ', 'వీడే ఉత్తమరచయిత' అని నిర్ణయించరు. కాబట్టి ఈ కథలు విమర్శించే విమర్శకులకు ఒక మనవి. హారర్ కథలు కాబట్టి 'మూఢనమ్మకాలను పెంచేస్తాయ'ని విమర్శించే ముందు ఒక్కసారి కథలు చదివి, వాటిలోని చమత్కారం, కథలో 'మూడ్'ని సృజించిన విధానం, కథ పూర్తయిన తరువాత, మనస్సుకు కలిగే 'చిరు జలదరింపు' అక్షరాల ద్వారా రచన సృష్టించిన దృశ్యాలను అర్థం చేసుకోవాలని మనవి.

భయానక కథలు అనగానే దయ్యాల కథలు, దయ్యాలు పీక్కుతినటం, రక్తమాంసాలు వెదజల్లటం, చివరికి 'అంతా కల' అని తేలటం లాంటి మూసకథలు కావివి. ప్రతి కథనూ ప్రత్యేక ప్రక్రియకు ప్రతీకగా తీర్చిదిద్దాలని ప్రయత్నించాను. ఈ కథలను చదివి, తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తపరచాలని పాఠకులకు మనవి. పాఠకులు ఈ కథలను ఆదరిస్తారన్న విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు. ఆ నమ్మకంతోటే విభిన్నమైన రచనలను సృజిస్తున్నాను. దాన్లో భాగంగానే, జగన్నాథశర్మ ప్రోత్సాహంతో ఇపుడు నవ్యలో డిటెక్టివ్ శరత్ ప్రధానపాత్రగా 'క్రైమ్ కథ' శీర్షిక నిర్వహిస్తున్నాను. దానికి లభిస్తున్న పాఠకాదరణ తెలుగు కథ ప్రపంచంలో పాఠకుల అభీష్టానికి, విమర్శకుల నమ్మకాలకు నడుమ ఉన్న అగాధాన్ని స్పష్టం చేస్తోంది. కాబట్టి ఈ పుస్తకాన్ని మీరు ఆదరించటమే కాక ఇతర పాఠకులకు కూడా పరిచయం చేయటం ద్వారా విభిన్న కథల రచనకు ఊపునివ్వాలని మనవి.

హారర్ కథలు రాయాలన్న ఆలోచన ఎప్పటినుంచో ఉన్నా, ఆ ఆలోచనకు ఊపునిచ్చింది మిత్రుడు కె.పి. అశోక్‌కుమార్. హారర్ కథలు రాయమని ప్రోత్సహించాడు ఆయన. ఆ ప్రోత్సాహాన్ని సాకారం అయ్యే వీలునిచ్చి, పాఠకులకు

అందించింది జగన్నాథ శర్మ. 'నవ్య'లో అనివార్య కారణాలవల్ల హారర్ కథలు అర్థాంతరంగా ఆపేయాల్సి వచ్చింది. అలా మిగిలిపోయిన కథ 'ఆవాహన'. హారర్ కథలు ఎంతగా ప్రాచుర్యం పొందాయో స్పష్టం చేస్తూ 'చిత్ర' మాసపత్రిక హారర్ కథల పోటీ నిర్వహించింది. హారర్ కథల పత్రిక ఒకటి వచ్చి ఆగిపోయింది. 'ఆవాహన'ను హారర్ కథల పోటీకి పంపితే దానికి ప్రథమ బహుమతి వచ్చింది. నా హారర్ కథల పట్ల, వాటికి ఉన్న ఆదరణపట్ల నా విశ్వాసాన్ని మరింత పెంచినవారు చిత్ర మాసపత్రిక సంపాదకులు 'యజ్ఞప్రసాద్'గారు. వీరందరికీ నా మనఃపూర్వక కృతజ్ఞతలు.

నేను ఏ రచన చేసినా దానికి ప్రథమ పాఠకులు, విమర్శకులు నా శ్రీమతి పద్మ, అమ్మ, సోదరి మాలిని. వారికి నా వందనాలు. ఈ పుస్తకం ముఖచిత్రం కోసం ఎంతో శ్రమపడ్డాను. నిజానికి సంవత్సరం క్రితం రావాల్సిన పుస్తకం, ముఖచిత్రం వల్ల ఆలస్యం అయింది. ఒక కథ చెప్పగానే, నాకు సంతృప్తినిచ్చే రీతిలో ముఖచిత్రాన్ని రూపొందించాడు మహేశ్ మళేకర్. ముఖచిత్రం విషయంలో నా వెబ్‌సైట్ పాఠకుల అభిప్రాయాలు ఎంతగానో తోడ్పడ్డాయి. వారందరికీ నా ధన్యవాదాలు. అచ్చుతప్పులు లేకుండా డిటిపి చేసి, అందంగా కూర్చిన రవిప్రభ, సబితలకు ధన్యవాదాలు. డిటిపి చేస్తూ కథలపై వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు నా విశ్వాసాన్ని పెంచాయి. అందంగా ముద్రించిన హిమాలయా గ్రాఫిక్స్ 'సూరి'కి ధన్యవాదాలు. 'ఆ అరగంట చాలు...' వందేళ్ల తెలుగు కథాసాహిత్య చరిత్రలో భయానక కథల తొలి సంపుటి, మీముందుంది. చదవండి. మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలపండి.

**– కస్తూరి మురళీకృష్ణ**

# ఆ అరగంట చాలు..

ఇది నేను కిరణ్‌కుమార్‌ను, నా స్వహస్తాలతో రాస్తున్నాను. బుధగ్రహవాసి బ్రహ్మబుధ్‌తో నా అనుభవాలను తరంగాల రూపంలో పరిశోధనా కమిటీకి సమర్పిస్తున్నాను. ఇందులో నేను సమర్పిస్తున్నదంతా నిజమే. నా అనుభవ పూర్వకంగా గ్రహించినదే. అతిశయోక్తులు, కల్పనలు ఏమీ లేవు.

❄ ❄ ❄

బుధగ్రహ వాసులకు, భూగోళ నివాసులకు మధ్య ఏర్పడుతున్న సంబంధాల పెంపుదలలో భాగంగా బుధగ్రహవాసి భూమికి తొలిసారిగా వస్తున్నాడని, అతడితో పాటూ వుంటూ భూగోళంలో అతడికి ప్రముఖ దేశాలను చూపించే బాధ్యత నాకే అప్పగించారని తెలిసి పొంగిపోయాను. బ్రహ్మబుధ్ వచ్చే రోజు కోసం ఎదురుచూస్తూ, మనకు బుధగ్రహవాసుల గురించి తెలిసిన కొద్ది సమాచారాన్ని పదే పదే మననం చేసుకుంటూ సమయం గడిపేశాను.

చివరికి బ్రహ్మబుధ్ వచ్చే రోజు రానే వచ్చింది. తలపై అటూ ఇటూ ఊగే రెండు ఆంటెన్నాలు, సాసర్లలాంటి కళ్లు, ఒక చిన్న రంధ్రంలాంటి నోరు తప్ప మిగిలిన అన్ని విషయాల్లో అచ్చు మనిషిలాగే ఉన్నాడు బ్రహ్మబుధ్. అతను నవ్వితే నోరు కాదు, కళ్లు విశాలమవుతాయి. నాకు భలే చిత్రమనిపించింది. అయితే బ్రహ్మబుధ్ నాతో తప్ప మిగతా ఎవరితో కలవడానికి అంత ఇష్టపడలేదు. ప్రయాణపు బడలికేమో అనుకుని త్వరత్వరగా గెస్ట్ హౌస్‌కు తీసుకువెళ్లాను. కాస్త విరామం తరువాత బ్రబును (షార్ట్‌కట్‌లో) ఆహ్వానిస్తూ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనకు తీసుకెళ్లాను. అయితే అసలు బ్రబు నాతో మాట్లాడే ప్రయత్నమే చేయలేదు. నావైపు ఒక రకమైన చూపు చూశాడు. అది జాలో, దయో అర్థం కాలేదు.

ముందు స్వాగతం పలికిన తరువాత భూగోళంలో పూర్వకాలంలో చేసే

నృత్యాలను తెరపై ప్రదర్శించారు. నేను వాటిలో లీనమైపోయాను. ఆ కాలంలో ప్రజలు ఎంత అదృష్టవంతులో అనిపించింది! అటువంటి నృత్యాలు బాల్యం నుంచీ దీక్షతో నేర్చుకునేవారట. అద్భుతమైన సంగీతంతో కూడిన ఇటువంటి ప్రదర్శనలు చూసే అవకాశం తనకి లభించింది.

ప్రస్తుతం వైజ్ఞానికంగా ప్రగతి సాధించడంతో నృత్యాలకు, సంగీతాలకు సమయం వ్యర్థం చేయకూడదని వాటిని మీట నొక్కగానే తెరపై సృష్టించే కంప్యూటర్లు తయారయ్యాయి. ఇలా ఎవరైనా ఇతర గ్రహాలనుంచి వస్తే ఇదీ మా ఒకప్పటి సంస్కృతి అని ప్రదర్శించడం ఒక ఆనవాయితీ అయింది. ఇదంతా బ్రబుకు వివరించాను.

కానీ బ్రబుకు ఇదేమీ పట్టినట్టు లేదు. చలిజ్వరం వచ్చినవాడిలా వొణికిపోతున్నాడు.

"ఏమయింది? మా వాతావరణం పడలేదా?" ఆత్రుతగా ప్రశ్నించాను.

"బాగానే వుంది. వెళ్లిపోదాం" బ్రబు మాట్లాడిన మొదటి మాట రికార్డు వేగంగా తిరిగితే వచ్చే మాటలాగా వుంది.

"అదేమిటి నీ గౌరవార్థం ఇచ్చే ప్రదర్శన ఇది" అని బుజ్జగించాను. ఇక ఏమీ అనలేక కూచున్నాడు. కానీ ముళ్లమీద వున్నట్టే వున్నాడు. ప్రదర్శన పూర్తయిన తరువాత ఆఘమేఘాల మీద ఇంటికి చేరుకున్నాం.

అయితే మరుసటి రోజు కూడా అతని ప్రవర్తన విచిత్రంగానే వుంది. నాలుగు గోడల మధ్య, యంత్రాల మధ్య వున్నప్పుడు తప్ప మిగిలిన సమయాల్లో ఎలాగో వుంటాడు. కనీసం పానీయాలు కూడా తీసుకోవడంలేదు. ఎటూ ప్రయాణం చేయడానికి ఇష్టపడటం లేదు. అసలు నాలుగు గోడలను వదలి బయటకు రావడానికి ఇష్టపడలేదు. (ఈ విషయం నేను అత్యవసర సమావేశంలో కమిటీకి నివేదించాను.)

అయితే నాకు ఆ రోజు తెలిసిందేమిటంటే వారం ఉండాలనుకున్న బ్రబు ప్రత్యేక పర్మిషన్ తీసుకుని మరుసటి రోజే వెళ్లిపోతున్నాడని.

చివరి రోజు బలవంతపెట్టి నేనే బ్రబును పూలతోటలకు తీసుకెళ్లాను. ఆ అందాన్ని అనుభవించలేకపోయాడు. ఒక్క ఎవా-400 (ఏ శబ్దమూ లోపల చేరని వాహనం)లో వున్నప్పుడు తప్ప ఇంకెక్కడా స్థిమితంగా వుండలేకపోయాడు.

చివరికి అద్భుత సౌందర్యానికి పేరుగాంచిన సూర్యాస్తమయ కొండల దగ్గరకు తీసుకెళ్లాను. మొత్తం భూగోళంలోకెల్లా సూర్యాస్తమయం ఇక్కడనుంచే అద్భుతంగా కనిపిస్తుందని శాస్త్రజ్ఞులు నిరూపించారు. బ్రబు ఇక్కడ కూడా అస్థిమితంగా కనిపించాడు. చివరకు నిలదీశాను.

"ఏమయింది నీకు బ్రహ్మబుధ్? మా గోళంలో ఏవీ మెచ్చుకోకూడదని

ముందే నిర్ణయించుకొచ్చావా? లేక మా గ్రహం అంత అసహ్యంగా ఉందా? ఇక్కడ ప్రతి చిన్న విషయానికీ తీవ్రంగా స్పందిస్తున్నావు? అసలు మా గ్రహానికి ఎందుకొచ్చినట్టు నువ్వు?"

మాట్లాడకుండా నవ్వేశాడు బ్రబు. నాకు ఒళ్లు మండిపోయింది.

"ఏమిటా నవ్వు? అసలు మీ బుధగ్రహవాసులకు సున్నిత మనస్తత్వం, కళాతృష్ణ అన్నవి తెలిసి ఏడిస్తేగా? మాకున్నంత సుందర ప్రకృతి మీకెక్కడిది? ఎంతసేపూ కొండలూ మట్టి తప్పించి! ఎక్కడో కలుగుల్లో ఎలకల్లా వుండే మీకు మా ఈ భవనాలు, విశాల వాతావరణం, జలజల పారే నదులూ నచ్చుతాయా? అద్భుతమైన మా నాట్యానికి మీరు స్పందిస్తారా? భావ, రాగ, తాళ విన్యాసాలు, శృతులూ, లయలూ మీకు తెలుస్తాయా?

అటు చూడు! ఆ కొండల నడుమ సూర్యుడు దిగిపోతూ ఉంటే మనస్సులో అవ్యక్త భావాల హోరు పెరిగి గొంతు ద్వారా బయటకు రావాలని తపనపడుతూంటే ఆ తపనకు అక్షరరూపం ఇవ్వాలని మాటలతో మనసుపడే ప్రసవవేదన ఎంత అద్భుతం!

ఆ కొండల వెనుక చూడు. వెలుతురు తన సహస్రబాహువులను ఆకాశంవైపు సాచినట్లు లేదూ!

ఆకాశంలో రంగులు చూడు. ఇళ్లకు తిరిగి వస్తున్న ఆ పక్షుల గుంపులను చూడు. ఏఏ రంగుల కలయికతో ఆ మిశ్రమాన్ని సాధిస్తారో చెప్పు? జీవితాంతం ఎన్ని పరిశోధనలను చేసినా ఎవరూ ఆ మిశ్రమాన్ని తయారుచేయలేరు. చెప్పు దీన్లో ఏం లోపం వుంది?" ఆవేశంగా బ్రబుని అడిగాను.

"పద ఇంటికి వెళదాం. రేపే నేను మా గ్రహానికి తిరిగి వెళ్లిపోవాలి" నాకు సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోవాలని చూస్తున్నాడు.

నేను వెనకే పరుగెత్తాను. "అందుకే... అందుకే ఇవాళ నిన్ను నిలదీస్తున్నాను. నాకు నువ్వు సమాధానం ఇచ్చి తీరాలి" బ్రబు ఆగాడు. నా కళ్లల్లోకి సూటిగా చూస్తూ చెప్పాడు –

"మీ ప్రకృతి అందమయినదే నేను ఒప్పుకుంటాను. ఈ దృశ్యమే కాదు ప్రకృతిలో ప్రతీదీ అద్భుతమే. అయితే దాన్ని ఆస్వాదించే తీరిక, ఓపిక మీ గ్రహవాసులకే లేదు. ఏదో మొక్కుబడిగా ఎప్పుడో ఓ గంట కోసం ఆదరాబాదరాగా వచ్చి చూసేశామనిపించుకొని వెళ్లిపోతారు. నేను మిమ్మల్ని విమర్శించదలచుకోలేదు. కానీ ఒక్క విషయం మాత్రం చెప్తాను.

మేము కొన్ని విషయాల్లో మీకన్నా సున్నితం. మీరు చూడలేనివి నేను చూడగలను. మీరు వినలేని సూక్ష్మశబ్దాలు నేను వినగలను. మావాళ్లు నన్నే ఎంచుకుని ఎందుకు పంపించారో నాకర్థమయింది."

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1350](http://kinige.com/kbook.php?id=1350)**

* * *

**Read other books by Kasturi Murali Krishna @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kasturi+Murali+Krishna&id=17**